06.09_Thur-Tharanam 1-8.qxd 9/5/2024 7:28 PM Page 1




www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం** సెప్టెంబర్ 06 , 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష ఋతువుభాద్రపద మాసం - శుక్ల క్షంతిథి:తదియవారం:శుక్రవారం(భృగువాసరే)నక్షత్రం:హస్త

దుర్మహూర్తము:ఉ8.16 - 9.06మరల మ12.23 - 1.12అమృతకాలం:తె3.22 - 5.08

రాహుకాలం:ఉ10.30 - 12.00

యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 09 వైఎస్ఆర్/కడప శుక్రవారం 06 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 09 YSR/KADAPA Friday 06 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# మోదీ-బైడెన్ ఫోన్‌కాల్..



వాషింగ్టన్: సెప్టెంబర్ 05 (తరణం బ్యూరో) ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫోన్‌కాల్‌లో సంభాషించుకున్నారని తాజాగా వైట్‌హౌస్ వెల్లడించింది.బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చితిపై గతవారం వారిద్దరూ తమ ఆందోళనలను పంచుకున్నారని తెలిపింది. ఆ దేశంలో ప్రజల భద్రత, ప్రజాస్వామ్య సంస్థల భవిష్యత్తు గురించి బైడెన్ తన ఆందోళనను వెలిబుచ్చారని పేర్కొంది. ప్రధాని మోదీ-జో బైడెన్) ఫోన్‌కాల్‌లో మాట్లాడుకున్నారని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇదివరకు భారత్ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి వెల్లడించింది. బంగ్లాలో మైనారిటీలు, ముఖ్యంగా హిందువుల భద్రత, త్వరగా సాధారణ స్థితిని నెలకొల్పాల్సిన అవసరాన్ని చాటిచెప్పినట్లు తెలిపింది.రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి మహమ్మద్ యూనస్ సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరిగిన ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అలాగే హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్ట్‌లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది.ఇదిలా ఉంటే.. షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది.

# విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్‌లా ఏ నగరమూ సిద్ధంగా లేదు:

## సీఎం రేవంత్



హైదరాబాద్: సెప్టెంబర్ 05. (తరణం బ్యూరో)సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు.హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు.

"కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం.

# హసీనా భారత్‌లో కూర్చొని ప్రకటనలు చేస్తే..: మహమ్మద్ యూనస్ హెచ్చరిక



ఢాకా: సెప్టెంబర్ 05 (తరణం బ్యూరో) భారత్‌లో కూర్చొన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం కోరేవరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరు దేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. రాజధాని నగరం ఢాకాలో తన అధికారిక నివాసంలో యూనస్ మీడియాతో మాట్లాడారు."హసీనాను తిరిగి స్వదేశానికి పంపాలని బంగ్లాదేశ్ అడిగేవరకు ఆమె భారత్‌లోనే ఉండిపోతే.. మౌనంగా ఉండాలి. ఆమె అక్కడ ఉండి మాట్లాడటం ఇబ్బందిగా మారుతుంది. ఆమె మౌనంగా ఉంటే.. మేం దానిని మర్చిపోతాం. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సూచనలు చేయడాన్ని ఎవరూ ఇష్టపడరు. దేశంలో దురాగతాల నుంచి ప్రజలకు న్యాయం అందించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయం జరగాలంటే తిరిగి ఆమెను వెనక్కి తీసుకురావాలి. లేకపోతే బంగ్లాదేశ్ ప్రజలు శాంతించరు. ఆమె పాల్పడిన దురాగతాలను అందరి ముందు విచారించాల్సిందే" అని యూనస్ అన్నారు. అలాగే భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. తాము భారత్‌తో సత్సంబంధాలను కోరుకుంటున్నామన్నారు. అయితే, హసీనా నాయకత్వంతోనే బంగ్లాదేశ్ (లో స్థిరత్వం ఉంటుందనే ధోరణిని భారత్ విడనాడాలంటూ వ్యాఖ్యలు చేశారు.భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న హసీనా . కొన్నిరోజుల క్రితం బంగ్లా పరిణామాలపై తొలిసారి స్పందించారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేశారు. "ఇటీవల కాలంలో ఆందోళనల పేరిట కొంతమంది విధ్వంసానికి దిగారు. హింసాత్మక దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈనెల 15న బంగబంధు భవన్ వద్ద మృతులకు నివాళులర్పించాలని దేశ ప్రజలకు పిలుపునిస్తున్నాను. అదేవిధంగా.. ఇటీవల హత్యలు, విధ్వంస చర్యలకు పాల్పడినవారిని గుర్తించి, తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నా" అని హసీనా పేర్కొన్నారు.

# తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్




హైదరాబాద్: సెప్టెంబర్ 05 (తరణం బ్యూరో)పశ్చిమ మధ్య పరిసర వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధ ఆవర్తనం సముద్రమట్టం నుంచి 7.6 కి.మీ ఎత్తు వరకు విస్తరించిందని తెలిపింది.దీని ప్రభావంతో తెలంగాణలో గురువారం నుంచి అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు.ఇవాళ కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు, శుక్రవారం అదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని స్పష్టం చేశారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఈశాన్య' సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం పెద్దపీట:

## షా

## త్రిపుర తిరుగుబాటుదారులతో శాంతి ఒప్పందం



దిల్లీ: సెప్టెంబర్ 05. (తరణం బ్యూరో)ఈశాన్య రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు.ముఖ్యంగా గిరిజనులు, వారి సంస్కృతి/ భాష/ అస్తిత్వాల పరిరక్షణ తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు, దిల్లీకి మధ్య భౌతిక దూరాన్ని తగ్గించేలా అనుసంధానత పెంచడమే కాకుండా హృదయాల మధ్యనున్న దూరాన్నీ ప్రధాని మోదీ తగ్గించారని చెప్పారు. త్రిపురలోని రెండు తిరుగుబాటు బృందాలతో ఆ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం శాంతి ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా బుధవారం నార్త్‌బ్లాక్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగించారు. త్రిపురలో శాంతి, పురోగతి దిశగా సాగుతున్న ప్రస్థానంలో ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని చెప్పారు. 'నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర', 'ఆల్ త్రిపుర టైగర్ ఫోర్స్'లతో ఒప్పందాలు కుదిరాయి. 35 ఏళ్లుగా చేస్తున్న పోరాటాన్ని వీడి జనజీవన ప్రవంతిలోకి వస్తామని ఈ రెండు సంస్థలు ప్రకటించినట్లు షా చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇంతవరకు కుదిరిన 12 కీలకమైన ఒప్పందాల ద్వారా ఈశాన్యంలో దాదాపు 10వేల మంది ఆయుధాలను విడిచిపెట్టారని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటన



విజయవాడ: సెప్టెంబర్ 05. (తరణం బ్యూరో) భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ సూచనల మేరకు నేటి నుంచి రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది.ఇవాళ విజయవాడతో పాటు ఏపీలోని వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు శివరాజ్ వెళ్లనున్నారు. బాధిత కుటుంబాలు, రైతులతో ఆయన మాట్లాడనున్నారు. అనంతరం విజయవాడలో అధికారులతో సమావేశం కానున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై అంచనాలు రూపొందించే అంశంపై కేంద్రమంత్రి పలు సూచనలు చేయనున్నారు. శుక్రవారం తెలంగాణలో శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాతో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఇతర ప్రాంతాల్లోనూ ఆయన పర్యటన కొనసాగనుంది. రైతులతో ఆయన మాట్లాడి సమస్యలను తెలుసుకోనున్నారు.

# బల్లకట్టుపై ఏలూరు కాలువ దాటి.. బుడమేరు ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన



విజయవాడ: సెప్టెంబర్ 05 (తరణం బ్యూరో)నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాలువ దాటి బుడమేరు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు.బల్లకట్టుపై వెళ్లి ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో పనులపై అధికారులతో ఆయన చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

06.09_Thur-Tharanam 1-8.qxd 9/5/2024 7:28 PM Page 2



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



సిద్ధవటం సెప్టెంబర్ 05(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం దిగువపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ శ్రీరామ్ వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ భారత దేశ రెండవ రాష్ట్రపతి మరియు మొదటి ఉపరాష్ట్రపతి అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ కూడా క్రమశిక్షణతో మెలిగి జీవితంలో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్కూల్ హెడ్మాస్టర్ శ్రీవాణి మాట్లాడుతూ భారతదేశపు గొప్ప విద్యావంతుడు మరియు ఉపాధ్యాయుడు అయిన సర్వేపల్లి రాధాకృష్ణ గారికి 1954లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న పొందడం గొప్ప విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, ఎన్ శిరీష, ఎం శిరీష, సుమలత, సుమతి, ఎం కుమారి, ఏ కుమారి, వరలక్ష్మి, కరీమునిస, రాణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో గురువులకు ఘనంగా గురుపూజోత్సవ సత్కారాలు

కాజీపేట, సెప్టెంబర్, 5 తరణం విలేఖరి ఓనమాలతో మొదలైన అక్షరాలు మనిషి జీవితాన్నే మార్చేసే గెలుపు మెట్లు అటువంటి ఓనమాలు నేర్పించి అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి విజ్ఞాన జ్యోతిని వెలిగించే వారు గురువులు, అటువంటి గురువులకుఘనంగాగురుపూజ దినోత్సవం బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో నిర్వహించడం జరిగింది.గురు బ్రహ్మ, గురు విష్ణుగురు దేవో మహేశ్వరహగురు సాక్షాత్ పరబ్రహ్మతస్మై శ్రీ గురవే నమఃఅని గొప్ప వక్త,ఉపాధ్యాయుడు, పండితుడు, తత్వవేత్త, విద్యావేత్త మరియు రాజనీతిజ్ఞుడు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి ,చైర్ పర్సన్ సరస్వతమ్మ , రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలనగావించారు.వారు మాట్లాడుతూ విద్యను నేర్పి, విజ్ఞానం,వివేకం నింపి, నాగరికత నేర్పించి, విద్యార్థుల జీవితానికి అర్థం తెలిపి, వారికి విలువలు పెంచి, వారి జీవితంలో మానవత్వపు విలువలు నింపే వారే గురువులు.కాబట్టి ఈ రోజున ఆ గురువులను పూజించడం మనకు ఎంతోముఖ్యమన్నారు. మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి వారు విద్యార్థులకు వివరించారు. డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ వేద కాలం నుండి గురువులకు మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత ఉందని,వారిలో ద్రోణాచార్యులు,వాల్మీకి, వేదవ్యాసుడు వీరంతా మన పురాణ గురువులు అని వారు జ్ఞానాన్ని,బోధనలను తమ శిష్యులకే కాదు ప్రపంచానికి అందించిన గొప్పవారని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులందరికీ విద్యార్థులు పాద పూజ చేసి పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు





మరియు ప్రసంగాలతో సభను జయప్రదం చేశారు.ఈ గురుపూజ దినోత్సవం లో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, ఉపాధ్యాయులు, పి ఇ టి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ

## యల్లటూరు శ్రీనివాసరాజు






రాజంపేట.సెప్టెంబర్. 5 (తరణం ప్రతినిధి)జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు ఆహార పొట్లాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని గురువారం ప్రకటనలో తెలిపారు.వరద బాధితులకు యల్లటూరు శ్రీనివాసరాజు తన వంతు అండగా నిలబడ్డారు.విజయవాడలోని సింగ్ నగర్ లోని ఆంధ్రప్రభ కాలనీ, న్యూ రాజరాజేశ్వరి పేట కాలనీలో వరద బాధితులకు యల్లటూరు శ్రీనివాసరాజు టీం ఆహారం పంపిణీ చేశారు.

# చదువుకునే విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం.

## మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి , సెప్టెంబర్ 5 తరణం విలేఖరిఅంబేద్కర్ బాలయోగి పాఠశాల విద్యార్థి కుటుంబానికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసిన మంత్రి సోదరులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిచదువుకొని విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన,మానసిక ఇబ్బందులకుగురిచేసేటటువంటి వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గ్రామం చిన్న పోతుల వాండ్లపల్లె కు చెందిన విద్యార్థిని బాల యోగి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి విద్యను అభ్యసిస్తుంది.ఇటీవలే విద్యార్థినికి జరిగిన ఘటనలో చెల్లించి పోయిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగింది. ఆహామీ ప్రకారం వారి సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు లక్కిరెడ్డిపల్లి మండలం తెదేపా నాయకులతో కలిసి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల నగదు వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థుల కోసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యంగా ఆడబిడ్డల విషయంలో చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే కఠినమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశాలిస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుకు వారి వసతి సదుపాయాలకు ఎటువంటి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవస్థలో ఎవరో ఒకరు తప్పు చేస్తే అందరూ కూడా అటువంటి వారు అనుకోవడం సరికాదన్నారు.లక్కిరెడ్డి పల్లి లో



సంఘటన వెలుగు చూసిన తర్వాత మంత్రి మండలి రాంప్రసాద్ రెడ్డి ప్రతి పాఠశాల ,హాస్టల్లను కూడా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. దేవపట్ల బాలీవుడ్ గురుకుల పాఠశాలను కూడా వారు ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడికి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. చిన్నపాటి సమస్యలను తన సొంత నిధుల ద్వారా అక్కడ ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి శ్రీకారం కార్యక్రమాలను కూడా చేపట్టారన్నారు. తమ బిడ్డ పట్ల ప్రిన్సిపాల్ భర్త ప్రవర్తించిన తీరుతో చాలా బాధపడ్డామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తమకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. అదేవిధంగా వారి ఆదేశాల మేరకు వారి సోదరులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమకు ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు..

# వరద బాధితులకు అండగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

## 6 కోట్ల రూపాయలు భారీ విరాళం ప్రకటన.
## జనసేనాని చిత్ర పటానికి పాలాభిషేకం.
## జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్.

మదనపల్లి సెప్టెంబర్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) గత కొన్ని రోజులుగా ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలు వరద ఉధృతి వల్ల జలదిగ్బంధం లో ఇరుక్కుని అనేక కష్టనష్టాలకు గురికావడం తో వారి సహాయార్థం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణకు ఒక కోటి రూపాయలు మరియు ఆంధ్రప్రదేశ్ కు ఒక కోటి రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధులకు విరాళంగా ప్రకటించడం ఆయన మానవత్వానికి నిదర్శనమని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా దాదాపు 400 గ్రామ పంచాయతీలకు గాను ఒక్కొక్క పంచాయతీకి ఒక లక్ష చొప్పున 4 కోట్ల రూపాయలు విరాళం ప్రకటించిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న ప్రజా నాయకునికి ప్రతి ఊరు, ప్రతి మండలం ప్రతి నియోజకవర్గంలో




పాలాభిషేకంలు ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ చేసిన సహాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలందరూ వారికి తోచినంత సహాయం చేసే విధంగా జనసేన శ్రేణులు అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. దేశ రాజకీయ చరిత్రలో ఒక రాజకీయ పార్టీ నాయకుడు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తన సొంత నిధులు 6 కోట్ల రూపాయలు విరాళంగా ప్రకటించడం ఇదే ప్రథమమని గుర్తు చేశారు. ఇలాంటి నాయకుడి ని ఆదర్శం గా తీసుకొని ప్రజా సేవకు పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర నారాయణ, జనసేన నాయకులు రామ్మూర్తి, చిరంజీవి, రమణ, అయాజ్, పవన్ లు పాల్గొన్నారు.

# ఈ పాఠశాలకు మోక్షం ఎన్నడో



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 05(తరణం విలేఖరి) : మండల పరిధిలోని నరసన్న పల్లె మండల పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం, 40 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలకు మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో నాడు నేడు ద్వారా పనులు ప్రారంభమై అరకొర పనులు జరిగి, నిధులు లేక పనులు పూర్తి కాలేదని గ్రామస్తులు ఆరోపించారు. కొత్త ప్రభుత్వంలో ఈ పాఠశాలకు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని విన్నవించారు.

# సమాజానికి దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయుడే.

## ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురు పూజోత్సవం.

మదనపల్లి సెప్టెంబర్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా, విశ్రాంత ఉపాధ్యాయులు రామ కృష్ణయ్య విచ్చేశారు. సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి మరియు అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు ల ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను పాటల, మాటల రూపంలో అలరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం మనందరికీ ఆదర్శమని అతి సాధారణ కుటుంబం నుంచి అసాధారణ స్థాయికి ఎదిగి నేటికీ కూడా చిరస్మరణీయు డుగా ఉన్నారని గుర్తు చేశారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కి మించిన వృత్తి మారేది లేదన్నారు. జనరల్ సెక్రెటరీ కవితా రాణి మాట్లాడుతూ తనకి జన్మనిచ్చి బృహత్తర బాధ్యతలు అప్పగించిన తల్లితండ్రులు మొదటి గురువులైతే, విద్యను నేర్పించి ప్రపంచాన్ని తెలియజేసిన గురువులకు హృదయ పూర్వక నమస్సులు తెలియ జేశారు. అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు మాత్రమే అద్భుతాలు సృష్టించ గలడని, బలంగా నమ్మిన వ్యక్తులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు ఏపీజే అబ్దుల్ కలాంలని మనలోని అజ్ఞానాన్ని పారద్రోలి




విజ్ఞానం అందించి అభ్యుదయం వైపు నడిపిస్తున్న గురువులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయని శ్రీలత, ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియ జేశారు.దినేష్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ మరియు శ్రావ్య ఇన్ఫోటెక్ వ్యవస్థాపక అధ్యక్షులు మోహన ను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థచే ఉచితంగ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందజేసి నందుకు జ్ఞాపిక దుశ్యాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్, గౌసియా బేగం, రెడ్డి ప్రసన్న, రెడ్డి శంకర్, సుప్రజ, సుమలత, బోధ నేతర సిబ్బంది ప్రమీల, వెంకటేశ్వర ప్రసాద్, దెరంగులసురేంద్ర లు పాల్గొన్నారు.

# టీచర్స్ డే సందర్భంగా 25 మంది ఉపాధ్యాయలను ఘనంగా సన్మానించిన మానవతా సేవా సంస్థ

లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్, 5 తరణం విలేఖరిడాక్టర్ సర్వేపల్లి రాధ కృష్ణ జయంతి సందర్భంగా లక్కీరెడ్డిపల్లి యమ్ ఆర్ సి భవన్ నందు గురు పూజత్సవం,టీచర్స్ దే ఘనంగా నిర్వహించిన మానవతా సంస్థ. మానవతా అధ్యక్షులు యస్ యమ్ డి సఫి నాయక్, చైర్మన్ ఏ యస్ బాలసుబ్రమణ్య%శీ%, కేద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఎర్పాటు చేసారు ముఖ్య అతిధిలుగా మండల విద్యా శాఖ అధికారి వెంకట సుబ్బయ్య, మానవతా కేంద్ర కమిటీ డైరెక్టర్ యన్ సహా దేవరెడ్డి, ప్రిన్సిపాల్ రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు. చైర్మన్ అధ్యక్షులు మాట్లాడుతూ మండలం లో ప్రభుత్వ మరియు ప్రవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ లను 25 మందిని యమ్ ఈ వో ఆధ్వర్యంలో ఎన్నిక చేసి మానవతా ఆధ్వర్యంలో సన్మానం చేయడం గొప్ప కార్యక్రమం గా తెలియ జేశారు.కేంద్ర కమిటీ సభ్యులు సహదేవ రెడ్డి, ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వ్యవస్థాపకులు శ్రీ యన్ రామచంద్ర రెడ్డి మా అందరికి గురువని సేవ చేసే భాగ్యం మాకు కలిపించారు, ఫౌండర్ ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా లో టీచర్స్ డే జరుపుకుంటునామని మానవతా 2004 లో 108 మంది తో మెదులై రాష్ట్ర వ్యాప్తంగా 120 శాఖల తో 75 వేల మంది సభ్యులు తో ప్రజా సేవ లో ఉచిత సేవలు అందిస్తునమ్మన్నారు.ఉత్తమ ఉపాధ్యాయలుగా ఈ క్రింది వారిని ఘనంగా సన్మానించిడం జరిగింది.బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలుడి.శ్రీదేవి,మల్లికార్జున, .ప్రమీలదేవి,యస్. కె. నరసింహులు, బి. రామాంజనేయులు,పి. రవికుమార్, బి శ్రీనివాస్,యమ్ శోభారాణి, శివారెడ్డి,కృష్ణ మూర్తినాయక్,మస్తాన్, సంజీవ కాంతమ్మ,షబానా జూనిషా,అమీర్ జాన్ ,మదన మోహన్ రెడ్డి,వెంకటేశ్వర్లు,,నాగేశ్వరమ్మా, ప్రమీల,షైని,జయలక్ష్మి,రవికుమార్, వెంకట



సుబ్బమ్మ,,యన్ సహా దేవరెడ్డి, వి రామ్ మోహన్ రెడ్డి, వెంకట సుబ్బయ్య. అందరిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, సర్టిఫికెట్,మెమంటో,శాలువా పూలమాల తో ఘనంగా సన్మానం చేసినా మానవతా కుటుంబ . సభ్యులు.ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ. శివయ్య, కృష్ణ చైతన్య రెడ్డి, రామాంజనేయులు,వి వి రమణారావు,మానవతా కార్య వర్గ సభ్యులు గాండ్ల పల్లి రవి, శ్రేనివాస్, రవికుమార్, పక్కిరయ్య, సుబ్బారెడ్డి ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీధర్,సుబ్బారాయుడు,వెంకటేశ్వర్ల, జగదీష్, మానవతా సభ్యులు అరిఫ్, ముక్తర్ అహమ్మద్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయలు, యమ్ ఆర్ సి సిబ్బంది, నలదాస్కూల్,మనీషాస్కూల్,విశ్వభారతిస్కూల్,యస్ వి జూనియర్ కాలేజ్ సిబ్బంది పాలొగొన్నారు.

# తెలుగుంగ కాలనీలో ప్రారంభమైన ఎన్.సి.సి క్యాంప్



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-05-(తరణం విలేఖరి)-వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్.సి.సి క్యాంపులు ఉపయోగపడతాయని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగుగంగ కాలనీలో సెప్టెంబర్ 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సి.ఏ.టి.సి) నిర్వహిస్తున్నట్లు క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ నీలయ్య తెలియజేశారు. ఈ క్యాంపునందు కడప, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల నుంచి దాదాపు 550 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారని తెలియజేశారు. అంతేకాకుండా ఈ క్యాంపు నందు డ్రిల్, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, గుడారాల నిర్మాణం, ఆయుధ విడిభాగాలను జోడించడం మరియు విడదీయడం వంటివాటిలో ప్రత్యేక శిక్షణతోపాటు గణతంత్ర దినోత్సవ వేడుకలకు క్యాడట్ల ఎంపిక చేయడంతోపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెంట్ మహేష్, శివరాం, గంగాధర్ పరేడ్ శిక్షకులు సుబేదార్, మేజర్ అనిల్, సి.ఎల్.ఎన్. రెడ్డి, కొండారెడ్డి, బస్నెట్ ఆఫీస్ సిబ్బంది సూపర్డెంట్ సరస్వతి, డేవిడ్, సీనియర్ అసిస్టెంట్లు ఉమ, ప్రియ, జయసుధ, జూనియర్ అసిస్టెంట్ రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల సమస్యల పరిష్కారానికి తొలి అడుగు

**ఢిల్లీలో కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖమంత్రి**
**జుయల్ ఓరమ్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి**
**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంపీ పర్యటన**
**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

నెల్లూరు సెప్టెంబర్ 5(తరణం బ్యూరో )జిల్లాకు ఎంతో ప్రత్యేకమైన ఏకలవ్య పాఠశాలలో తిష్ట వేసిన అనేక సమస్యలను తక్షణమే పరిష్కరించి గిరిజనాభివృద్ధికి బాటలు వేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్ కోరారు. ఇటీవల కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ సూచన మేరకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరులోని కొడవలూరు మండలం చంద్రశేఖరపురంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి అక్కడ ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి కావాల్సిన వసతులను తెలుసుకున్నారు. ఈ సమస్యలను తప్పకుండా కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని నాడు ఎంపీ స్పష్టం చేశారు.అనుకున్నదే తడవుగా ఢిల్లీ వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్ ఆయన కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏకలవ్య పాఠశాలలో ఉన్న సమస్యలపై కేంద్రమంత్రికి సవివర నివేదికను అందించారు. పాఠశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని, తెలుగు తెలిసిన వ్యక్తులను నియమిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కేంద్రమంత్రికి వివరించారు. ఆయా విభాగాలకు పర్మనెంట్ స్టాఫ్‌ను నియమించాలని కోరారు. అలాగే నాన్ టీచింగ్ స్టాఫ్ సరిపడా లేకపోవడంతో ఉన్నవారిపై ఒత్తిడి అధికంగా ఉందని, అకౌంటెంట్ దగ్గరి నుంచి స్వీపర్ల వరకు వెంటనే నియమించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆగిపోయిన



ఇండోర్ స్టేడియాన్ని వెంటనే పూర్తి చేయించి విద్యార్థులను మేలు చేయాలని కోరారు. విద్యార్థులకు డైనింగ్ హాలు లేకపోవడంతో చెట్ల కిందే భోజనాలు చేస్తున్నారని, నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాలు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హాస్టల్ చాలా చోట్ల దెబ్బతిందని, వెంటనే కిటికీలు, ఇతర నిర్మాణాలు పూర్తి చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. అలాగే ఏదైనా ఎమర్జెన్సీ సమయాల్లో విద్యార్థులను తీసుకెళ్లేందుకు ఒక వాహనం కూడా ఏర్పాటు చేయించాలని కోరారు. దాంతోపాటు పాఠశాల ఆవరణ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ పలుచోట్ల ధ్వంసమైందని, వెంటనే దానికి మరమ్మతులు చేపట్టాలని వివరించారు.ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన సమస్యలపై కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ సానుకూలంగా స్పందించారు. అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఎంపీ గా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ తెలిపిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఏకలవ్య పాఠశాలను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దేందుకు తప్పకుండా కృషి చేస్తామని, గిరిజనాభివృద్ధికి పాటుపడతామని ఆయన పేర్కొన్నారు.

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దవటం సెప్టెంబర్ 5 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని కడప అర్బన్ ఏ సిడిపిఓ ఎన్.శోభారాణి పేర్కొన్నారు.గురువారం ఆమె మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని భాకరాపేట సెక్టార్ నందు పేరయ్యగారిపల్లి మినీ వర్కర్ ( ఓసి) మహబూబ్నగర్,(ఈ డబ్ల్యూ ఎస్ ) భాకరాపేట ( బీసీఏ ) హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కడపలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలన్నారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ ఎసిడిపిఓ ఎన్.శోభారాణి**



సిద్దవటం సెప్టెంబర్ 5(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు బాలింతలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఎ సిడిపిఓ ఎన్.శోభారాణి అన్నారు.పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని మాధవరం-1 పంచాయతీ పార్వతీపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భవతులు,బాలింతలు పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు.ఈ సందర్భంగా ఏ సిడిపిఓ మాట్లాడుతూ,ఆరోగ్యకరమైన శిశువు జననం తల్లి తీసుకునే పౌష్టికాహారంతోనే సాధ్యమన్నారు.గర్భిణీలు తీసుకునే పౌష్టికాహారంతో కాన్పుల మరణాలు అరికట్టవచ్చున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిత్యావసర సరుకులతో చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. శ్రీవిద్య,ప్రదం డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ యు.స్వరూపారాణి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం.

మదనపల్లి సెప్టెంబర్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బిజెపి మదనపల్లి పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదును భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా ఇంచార్జి చంద్రమౌళి ప్రారంభించారు. గురువారం ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సంఘటన్ పర్వ, సదస్యత అభియాన్ 2024 ను బీజేపీ అధ్యక్షుడు బర్నేపల్ రవికుమార్ ఆధ్వర్యంలోహాస్థానిక నీరుగట్టు వారి పల్లె నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఇంచార్జి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచం లోనే బిజెపి అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీ అన్నారు. ఏ పార్టీ కూడా బిజెపి లా పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, నైతిక విలువలున్న పార్టీ అని ఇందులో అతి సామాన్య కార్యకర్త కూడ దేశంకోసం చిత్తశుద్ధితో కృషిచేస్తే ఏ స్థాయికి వెళతారో అటల్ జీ, మోదీజీ అందుకు పెద్ద ఉదాహరణ అని గుర్తు చేశారు. మన సిద్ధాంతం సబ్ కా సాత్ సబ్ కా వికాస్. ప్రస్తుతం మోదీజీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందని, పార్టీ లో చేరాలని ఆసక్తి ఉన్న వారు చేరడానికి ఆసక్తి



ఉన్నవారు 8800002024 కు మిస్డ్ కాల్ ఇవ్వగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెకే వర్మ, కోరముట్ల వెంకటేష్, భువనేశ్వర్ సత్య, భగవాన్, పచ్చి పాల వసంత కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయుడు



ఒంటిమిట్ట సెప్టెంబరు 5 తరణం విలేఖరి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయుడిని ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగన్న అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను హెచ్ఎం గంగన్న ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తలరాతలు రాసేది బ్రహ్మదేవుడు అయితే బడి రాతలు రాసేది ఉపాధ్యాయుడని అన్నారు. ప్రతివ్యక్తి జీవితంలో గురువు, తల్లిదండ్రుల పాత్ర ఉంటుందని అన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అంతగొప్పస్థానం గురువుకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలు నేర్పించి వారి భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ్,నంద్యాల సాంబయ్య, గ్రామస్తులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు దాడులు ఉధృతం చేయాలి

**గంజాయి వల్ల కలిగే అనర్థాలపై యువతకు**
**అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
**డి.ఎన్.సి.సి ( డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ )**
**సమీక్షా సమావేశం**
**జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు**

కడప సెప్టెంబర్ 5 (తరణం క్రైమ్ రిపోర్టర్) జిల్లాలో గంజాయి నిర్మూలనకు విస్తృతంగా దాడులు నిర్వహించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ఆదేశించారు. పజిల్లాలో గంజాయి నిర్మూలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డి.ఎన్.సి.సి ( డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ ) టీం తో సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ గంజాయి జిల్లాలోకి రాకుండా నిఘా ఉంచి కట్టడి చేయాలని ఆదేశించారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హజ్.ఎన్.సి.సి టీమ్ ఆధ్వర్యంలో దాడుల మరియు నమోదైన



కేసుల వివరాల గురించి ఆరా తీశారు. ఇప్పటివరకు గత 40 రోజుల్లో 17 కేసులు నమోదు చేసి 34 మందిని అరెస్టు చేసి 29 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. హొంజాయి సేవిస్తూ పట్టుబడ్డ 100 మంది కి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు డి.ఎన్.సి.సి అధికారులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యు.వెంకట కుమార్, డి.ఎన్.సి.సి అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

06.09_Thur-Tharanam 1-8.qxd 9/5/2024 7:28 PM Page 4



# గ్రామీణప్రాంతాల విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఆపునట్లు చర్యలు తీసుకోవాలి

### -ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా శాఖధికారి గోపాల్ రెడ్డికి పిడియస్ యు వినతి.



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -05-(తరణం విలేఖరి)-జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఆపునట్లు చర్యలు తీసుకోవాలని గురువారం ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్ రెడ్డికి పిడియస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. జిల్లా, పట్టణ మరియు మండలం కేంద్రాలలో వివిధ పాఠశాలలు,కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలనుండి చదువులు సాగిస్తున్నారని, ఆర్టీసీ బస్సులు ప్రధానంగా జిల్లాలో చెన్నూరు,ఖాజీపేట,రామాపురం, పెండ్లిమర్రి,ఎల్లటూరు, నందిమండలం,భాకరాపేట, ఒంటిమిట్ట,సిద్ధవటం,చాపాడు, జీవి సత్రం, గువ్వలచెరువు తదితర గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు నిర్ణీత సమయంలో చేరుకోలేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, పిడియస్ యు నగరనాయకులు మనోజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో నిత్యావసర సామగ్రి, ఆహారం పంపిణి

### -ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టీం సభ్యులు



ఏలూరు, సెప్టెంబరు 05 (తరణం ప్రతినిధి)విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఆదేశానుసారం వారి బృందం బాధిత ప్రాంతాలలో వెజ్ బిర్యానీ ప్యాకెట్లు, తాగునీరు, పాలు, బ్రెడ్ ప్యాకెట్లతో సహా నిత్యావసర సామగ్రిని పంపిణీ చేశారు. టీం పి ఎం కె సభ్యుల బృందం, విజయవాడలోని పైపులనగర్, ప్రకాష్ నగర్, వైయస్సార్ కాలనీ, న్యూ ఆర్ఆర్ పేట ఓల్డ్ ఆర్ఆర్ పేటలో వరద ప్రభావిత ప్రాంతాలకు ఈ నిత్యావసరాలను పంపిణీ చేసింది, ఛాతీ లోతు వరద నీటిలో ఇంటి ఇంటికి తిరిగి పంపిణీ చేసారు. మరికొన్ని నిత్యావసర వస్తువులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.

# సైదాపురంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

### ఎంపీడీవో శివకుమార్



నెల్లూరు సెప్టెంబర్ 5(తరణం బ్యూరో )సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది వారేనని ఎంపిడివో శివకుమార్ తెలిపారు.సైదాపురంలోని కల్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సైదాపురంలోని కల్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన ఎంపిడివో శివకుమార్, ఎస్ఐ క్రాంతి కుమార్ తదితరులు సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో శివకుమార్ మాట్లాడుతూ..తాను ఉపాధ్యాయుడి కుమారుడేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుడికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థులను ఉన్నతిగా తీర్చిదిద్దేది వారేనని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు చెబుతున్నానని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ అనూరాధ, ఎం.ఈ.వోలు దయాకర్, సుప్రియ. తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ డే సందర్భంగా గురువులకు ఘనసన్మానం



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -05-(తరణం విలేఖరి) కడప నగరంలోని అల్మాస్ పేట సర్కిల్ లో ఉన్న ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో టీచర్స్ డే ను పురస్కరించుకొని ప్రముఖ సీనియర్ గురువులు భారత రాష్ట్రపతి పురస్కార అవార్డు గ్రహీత విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, విశ్వ భారతి ఎయ్ డెడ్ స్కూల్ ఉపాధ్యాయురాలు కె సత్యవతి, జి ఆర్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ రహీంలను మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖులు సర్వశిక్ష అభియాన్ సెక్టోరియల్ ఆఫీసర్ ఎం కేశవరెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ చిన్న పిల్లల వైద్యులు కె నాగేంద్ర ప్రసాద్, రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ హిదాయతుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, అటువంటి గొప్ప వృత్తి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విద్వాన్ గానుగపెంట హనుమంతరావు దాదాపు 58 సంవత్సరాల నుండి విశిష్ట సేవలందిస్తూ, గతంలో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు. అధ్యాపకులుగానే కాకుండా సాహితివేత్తగా, కవులుగా, కళాకారులుగా మొల్ల సాహితి పీఠం అధ్యక్షులుగా అందిస్తున్న సేవలు సమాజానికె ఆదర్శనీయన్నారు. విశ్వ భారతి ఏడెడ్ స్కూల్ ఉపాధ్యాయురాలు కె సత్యవతి గత 22 సంవత్సరాల నుండి విద్యార్థులకు ఉత్తమ సేవలందిస్తూ వారికి విద్య గురించి అవగాహన కల్పిస్తూ సేవలందించడం ప్రశంసనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తి కొనసాగిస్తూ విద్యాపరంగా సేవలందిస్తూ జి ఆర్ స్కూల్ ను స్థాపించి గత 15 సంవత్సరాల నుండి విద్యా లో విశిష్ట సేవలందిస్తున్న అబ్దుల్ రహీమ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర సెంటర్ మేనేజర్ ఎస్.కె అంజుమ్, మొల్ల సాహితి పీఠం కార్యవర్గ సభ్యులు పార్వతి, శివశంకర్, ఉపాధ్యాయులు, మౌలానా సొసైటీ సభ్యులు, సుల్తాన్ సలావుద్దీన్, సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సరియైన మార్గ మార్గదర్శకులు ఉపాధ్యాయులే.

### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా.
### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.






మదనపల్లె సెప్టెంబర్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : సమాజానికి సరియైన మార్గ మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనయితీ అన్నారు.నేటితరం ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తి అన్నారు. ఉపాధ్యాయులు ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.సమాజంలో గురువుల పాత్ర ఎంతో అమూల్యమైందని కొనియాడారు.గురువులను ప్రతి ఒక్కరు గౌరవించు కోవాలన్నారు.మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తు పెట్టుకోవాలన్నారు.ఇందులో భాగంగా పలువురు ఉపాధ్యాయులను శాలువా,జ్ఞాపకలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానాంబికా కళాశాలల అధినేత కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్,వెంకటరెడ్డి సిద్ధార్థ కళాశాలల అధినేత వెంకట రెడ్డి,20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి,టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బాలు స్వామి,మార్పూరి నాగార్జున బాబు,సూదిళ్ల సుధాకర్,రాటకొండ మధుబాబు,ఒంటికొండ వెంకటేష్,బాలు,పూలకుంట్ల హరిబాబు,ఎంపీడీవో భాను ప్రసాద్,ఎస్టియు నాయకులు పోకల మధుసూదన,ఉపాధ్యాయులు మహమ్మద్ ఖాన్,రమణారెడ్డి,పురం వెంకటరమణ,సహదేవ మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో గురుపూజోత్సవం







కడప సెప్టెంబర్ 5 (తరణం విలేకరి)కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోగురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయ దినోత్సం గొప్పతనాన్ని, ఉన్నతమైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను ప్రిన్సిపల్ నూర్జహాన్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి చెప్పలి రాజారావు,హబీబుల్లా,శ్రీరాము లురెడ్డి,దక్షిణామూర్తి,సుధాకర్ రెడ్డి,పద్మావతి,చంద్రమౌళి,అమృతరాజు,సుజాత,రోజమ్మ,యోగేశ్వర్ రెడ్డి,శేషాద్రి శేఖర్ ,కృష్ణవేణి,అమీరుల్లాఖాన్ ,హరికృష్ణ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# టీచర్స్ డే సందర్బంగా శ్రీనివాస డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి అనూహ్య స్పందన.
### 110 యూనిట్లు రక్తం సేకరణ.






మదనపల్లి సెప్టెంబర్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె సహకారంతోరక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్త దాన శిభిరానికి అనూహ్య స్పందన లభించింది. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిది కేంద్రం పర్యవేక్షణ లో జరిగిన రక్త దాన శిబిరం లో 110 యూనిట్లు రక్తం సేకరించారు. ఇందులో నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ ( ఎన్ ఎస్ ఎస్ ) వాలంటీర్లు చురుగ్గా పాల్గొన్నారు.కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ ఎన్.కృష్ణా రెడ్డి, ప్రిన్సిపల్ బి. కృష్ణారెడ్డి మరియు కరస్పాండెంట్ ఎన్. శ్రీనివాసులు రెడ్డి లు ప్రారంభించగా లయన్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నివేదిత, పిఆర్ఓ గౌతమ్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎన్.కృష్ణా రెడ్డి మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, రక్త దానం చేయడం అంటేనే ప్రాణాలను కాపాడే కార్యక్రమం అని తెలియ జేశారు. 110 యూనిట్లు రక్తం అందించడం పట్ల దాతలను అభి నందించారు. ఇదే విధంగా భవిష్యత్తు లోను సహకారం అందిస్తామని ప్రకటించారు.లయన్స్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ రక్త దాన శిబిరం లో ఉత్సాహంగావిద్యార్థులు,అధ్యాపకులు, స్థానికులు ముందుకు వచ్చి విజయ వంతం చేయడం పైన కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోసం లయన్స్ క్లబ్ చేపట్టే కార్యక్రమం లో సహాయ సహకారాలు అందించిన రక్త దాతల స్ఫూర్తి ని కొనియాడారు. అనంతరం దాతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు జి ఈ టి మహేష్, బాబులాల్ భండారి, వాసుదేవ్ ప్రసాద్, కే ఎస్ ఎస్ ప్రసాద్, వెంకట్రమణ రెడ్డి, డాక్టర్ భార్గవ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ మాసం పగడ్బందీగా అంగన్వాడి సెంటర్లో అవగాహన కల్పించాలి

## సిడిపిఓ లకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం

నిర్మల్ సెప్టెంబర్ 5(తరణం బ్యూరో ) పౌష్టికాహారం పై ప్రతి అంగన్వాడి సెంటర్లో అవగాహన కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారుపోషణ అభియాన్ కి సంబంధించిన పోషణ మాసంలో నిర్దేశిత లక్ష్యాలు ప్రణాళికా బద్ధంగా పూర్తిచేయాలని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ మాసం కార్యక్రమం పై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 1 నుంచి 30 తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా వారాల వారిగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో శిశువులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. సంబంధిత అన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అంగన్వాడీ చిన్నారులకు హెపటైటిస్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించాలన్నారు. చిన్నారులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సరైన ఆహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో న్యూట్రి గార్డెన్లను ను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు, త్రాగునీరు, కోడిగుడ్లు, బియ్యం, తదితర వస్తువుల నాణ్యతను పరీక్షించి నివేదికలు రూపొందించాలన్నారు. తల్లిపాలు శిశు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతగానో మేలు చేస్తుందని, తల్లిపాల ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖ సహకారంతో రక్తహీనత నిర్ధారణ పరీక్షలు





నిర్వహించి, రక్త హీనత పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన వారికి మందులను అందించాలని ఆదేశించారు. పోషణ మాసం కార్యక్రమంలో మహిళా స్వయం సంఘాలను, తల్లిదండ్రులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అనంతరం పోషణ మాసం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి, అధికారులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్వో రాజేందర్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, మెప్మా పీడీ సుభాష్, సిడిపివోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణకు మట్టి గణపతులనే నిలపాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి

నిర్మల్ సెప్టెంబర్ 5(తరణం బ్యూరో ) రానున్న వినాయక చవితి సందర్భంగా నిర్మల్ జిల్లాలోపర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పర్యావరణహితమైన మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన పెంచేందుకు, కాలుష్య నియంత్రణ మండలి వారి పోస్టర్లను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని, వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కోరారు. మట్టి విగ్రహాల వినియోగాన్ని పెంచేందుకు ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణాలు, గ్రామాలలోని ముఖ్యమైన కూడళ్ళు, బస్టాండులు, తదితర ప్రాంతాలలో హోర్డింగులు, పోస్టర్లు ఏర్పాటు చేసి మట్టి గణేష్ విగ్రహాల ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. రసాయన రంగుల ద్వారా కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణహితమైన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని



తెలిపారు. మట్టి విగ్రహాల తయారీని ప్రోత్సహించడం ద్వారా చేతి వృత్తుల వారికి జీవనోపాధిని కల్పించిన వారమవుతామని అన్నారు. మట్టి విగ్రహాల వినియోగంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు రంజిత్ కుమార్, లక్ష్మణ్ ప్రసాద్, మెప్మా పీడీ సుభాష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ రాధ పర్యవేక్షణలో అమీన్ పూర్ లో అక్రమ నిర్మాణాలు తొలగింపు





పఠాన్ చేరు, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ ప్రభుత్వ భూములలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించారు. 462 సర్వే నెంబరుల్లో నిర్మించిన స్కూల్ కంపౌండ్ వాల్ అలాగే అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి 462 సర్వే నంబరులో రెండు వేల గజాల వరకు అక్రమించారని అందులో కమర్షియల్ గా వాడుకుంటూ ప్రభుత్వ భూమిని కిరాయికి ఇచ్చారని అది ప్రభుత్వ స్థలమని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. పాండురంగారెడ్డి నా పట్టా భూమిలో కట్టుకున్న భవనాన్ని కనీసం నోటీసు ఇవ్వకుండా ఏలా కూల్చి వేస్తారని తహశీల్దార్ రాధతో వాగ్వివాదానికి దిగారు. పోలీసులు పాండురంగారెడ్డికి సర్ది చెప్పి పంపివేశారు.అమీన్ పూర్ మండలంలో 462 సర్వే నెంబర్లో రెండు ఎకరాల 16 గుంటల ప్రభుత్వ భూమి అందులో 36 గుంటలు భూమి ఎంకరేజ్మేంట్ అయింది. పుజన్ ఇంటర్నేషనల్ స్కూల్ 17 గుంటలకు భూమీ కమర్షియల్ కాంప్లెక్స్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి నిర్మించారు. దాన్ని కూడా కూల్చివేసి స్వాదీనం చేసుకున్నామని తహసీల్దార్ రాధ వివరణ ఇచ్చారు. 462 సర్వే నెంబరుపై చాలా ఫిర్యాదులు వచ్చాయని, సర్వే చేయించి స్వాదీనం చేసుకుంటామని అన్నారు. అదే విదంగా ఇలా అమీన్ పూర్ సర్వే నెంబర్ 119 లో 400 ఎకరాల భూమి కోర్టు కేసులో ఉంది. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్లాట్లు చేసి రాళ్లు పాతడం జరిగిందని తెలిపారు. పటన్ చేరు డిఎస్పీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. అమీన్ పూర్ అక్రమ నిర్మాణాలపై నిరంతరం ఈ డ్రైవ్ కొనసాగుతుందని, ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయి. అందువల్ల కబ్జా లకు గురవుతున్నాయి. ఫిర్యాదులు అందిన వెంటనే సర్వే చేసి కూల్చేస్తామన్నారు. నోటీసులు కూడా ఇస్తున్నామ ని అన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తహసీల్దార్ రాధ అన్నారు.

# బొల్లారంలో వలస కుటుంబాలకు మౌలిక వసతుల కల్పనకు కృషి

## కాజిపల్లిలో పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..కలెక్టర్ క్రాంతి వల్లూరు

పఠాన్ చెరు, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ బొల్లారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధిక వర్షాల వలన పర్యటించారు. కాజిపల్లి గ్రామంలోని 181 సర్వే నెంబర్ లోని వలస కుటుంబాలు మౌలిక వసతులు మెరుగుకు కృషి చేయునట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముందుగా ఖాజిపల్లి గ్రామంలో జిఎంఆర్ కాలనిలో వలస కుటుంబాలతో సమావేశమ య్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ వలస కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వలస కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కావలసిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో పాఠశాల నిర్మాణం కోసం స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడిపాఠశాలను తనిఖీ చేశారు. జిన్నారం మండలంలో తాగునీటి ఎద్దడికి అవసరమైన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్నా వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సమయపాలన పాటించాలని వర్షాల కారణంగా వైరల్ ఫీవర్





లు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బొల్లారంలో బిఎల్వోలుసర్వే చేస్తున్న ఓటరు జాబితా ఎస్-ఎస్ఆర్ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా సర్వే పరిశీలించారు. అనంతరం గ్రామ శివారులోని మాధవానికుంట చెరువును పరిశీలించి చెరువు ఎప్టిఎల్ పరిధివివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడుకోవాలని అన్నారు. గ్రామంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్ఎస్ఆర్ ఫండ్స్ కింద అవసరమైన మరమ్మత్తు పనులు మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ . పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఏం హెచ్ ఓ గాయత్రీ దేవి, తహసీల్దార్ భిక్ష పతి, ఇరిగేషన్ డిఈ రామస్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్, సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే' వేడుకలు



పఠాన్ చేరు, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రంలో గల గీతం డీమ్డ్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా ప్రెషర్స్ 'దే' నిర్వహించారు. టెక్నాలజీ మేనేజ్మెంట్, సిస్టమ్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్స్, హ్యూమానిటీస్ లలో 2024-25 విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం సీనియర్ విద్యార్థులు దీనిని ఏర్పాటు చేశారు. నూతన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడం, వారిలోని సృజనాత్మకతను వెలికితీసి, విద్యార్థుల మధ్య స్నేహాన్ని పెంపొందించి, వారంతా తమ స్వగృహంలోనే ఉన్నామనే భద్రతా భావనను కలిగించే లక్ష్యంతో ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించారు. ఈ యేడాది వేడుకలలో ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్, సాంప్రదాయ సమకాలీన నృత్య ప్రదర్శనలు, స్థానిక జానపద బ్యాన్లు, బాలీవుడ్ హిట్లతో కూడిన శ్రావ్యమైన పాటలు, వినోదాత్మక స్కిట్లు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపాయి. అందగా అలంకరించిన ప్రాంగణంలో వసంతైన విందు ఈ వేడుకలను మరపురాని రోజుగా మార్చాయి. ఎంతో వుందిని ఆకట్టుకున్న ర్యాంప్ వాక్ లో విద్యార్థులు తము చరిష్మా, శైలిని ప్రదర్శించారు. ఇక మిస్టర్. అండ్ మిస్ ఫ్రెషర్స్ ప్రకటన కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూసి, విజేతలను ప్రశంసలతో ముంచెత్తారు. తమ విద్యా లక్ష్యాలను నెరవేర్చుకోవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా, వృత్తి నిపుణులుగా ఎదిగాలని ప్రతి ఒక్కరూ దీక్షబూనాలని మేనేజ్ మెంట్ ప్రతినిధులు ఫ్రెషర్స్ కు సూచించారు. గీతం కుటుంబంలోకి వారికి సాదరంగా స్వాగతించారు. సీనియర్ల నుంచి తమకు లభించిన సాదర స్వాగతానికి ఫ్రెషర్లు కృష్ణతలు తెలియజేశారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి వారు చేన ప్రయత్నాలను అభి నందించారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పడిన స్నేహబంధం గీతమ్ లోని శక్తివంతమైన కమ్యూనిటీకి నిదర్శనంగా నిలవడమే గాక, ప్రతి విద్యార్థికి విలువ ఉంటుందని మరోసారి రుజువు అయింది.

# వరద బాధితులను ఆదుకోవడంలోతెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలవాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

నిర్మల్ సెప్టెంబర్ 5 (మంత్రరాజ దేవేందర్ తరణం బ్యూరో )వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యానికి వరదల్లో నష్టపోయిన ప్రజలకు అండదండగా నిలవాలని కోరారు ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ఇతర రంగాల్లోని ప్రముఖులు స్పందించాలని అన్నారు "వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయాన్ని అందించి మానవత్వం ప్రదర్శించాల్సిన సమయమిది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుతున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్ )కి విరాళాలు ఆన్ లైన్ బ్యాంకింగ్ ద్వారా గానీ, చెక్కులు, డీడీల రూపంలోగానీ లేదంటే యూపీఐ పేమెంట్ యాప్స్ నుంచి ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిగానీ పంపవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఆర్థిక సహాయకులకు




తెలంగాణ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఖానాపూర్ సెప్టెంబర్ 5(తరణం బ్యూరో ) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ ప్రాంతంలోని పలు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు పాఠశాలలో గల విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించి ఉపాధ్యాయులు పేరెంట్స్ శభాష్ అనిపించుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల వేషధారణలో వివిధ ఉపాధ్యాయులను అనుకరిస్తూ పాఠాలు బోధించడం హర్షనీయం పట్టణంలోని విద్యానగర్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది పాఠశాల కరస్పాండెంట్ పడాల ప్రభాకర్ ఇతర ఉ



పాధ్యాయులు సిబ్బంది పాల్గొని ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పిన దాంట్లో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు

తరణం | వైఎస్ఆర్/కడప | 6 | శుక్రవారం, 06, సెప్టెంబర్ 2024

# గ్రామాల సందర్శించిన ఎంపీ ఓ రత్నాకర్ రావు





ఖానాపూర్ సెప్టెంబర్ 5(తరణం బ్యూరో ) ఖానాపూర్ మండలంలోని గిరిజన గ్రామాలైన ఎర్వచింతల్,కొలాంగూడ , పంచాయతీలను మండల పరిషత్ అధికారి చిక్యల రత్నాకర్ రావు సందర్శించారు గ్రామాల్లోని పరిశుద్ధ పనులు పంచాయతీ రికార్డులను పరిశీలించారు గ్రామాల్లో సిజనల్ వ్యాధులు సొకకుండా స్ప్రే చేయించారు గ్రామ గ్రామాల్లో వీధులు తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాల్ సింగ్ పంచాయతీల కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## సమాజం అభివృద్ధికి ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ముఖ్యం

### ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా వారికి శాలువాతో సన్మానించిన..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల చేతుల మీద ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులకు సక్రమమైన విధానంలో విద్య బోధిస్తే భవిష్యత్తులో విద్యార్థు లందరూ మంచి సమాజం ఏర్పచుకుంటారని ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. అదే విధంగా ఒక ఇంజనీరి, డాక్టర్, లాయర్, టీచర్ కావాలన్నా

ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ముఖ్యం అని అన్నారు. అదేవిధంగా గురువులను గౌరవించడం మన బాధ్యతానే వారికి రామచంద్రపురం పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులందరికీ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,

ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ప్రిన్సిపల్ వినోద్ సౌద వెల్లడి

ఇచ్చోడా సెప్టెంబర్ 4(తరణం బ్యూరో ) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలంలోగల సాంఘిక గురుకుల బాలుర కళాశాలలో స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ సౌద ఒక ప్రకటనలో తెలిపారు ఇంటర్ మొదటి సంవత్సరంలోని బైపిసి ఎంపీసీ సెక్షన్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు స్పాట్ అడ్మిషన్ నేడు 6 తేదీలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నట్లుతెలిపారు అసక్తిగల బాలురు అడ్మిషన్ పొందేందుకు పాల్గొనాలని కోరారు

## వినాయక చవితి సందర్భంగా ఏలాంటి ఘర్షణలు జరుగవద్దని కమిటీల సభ్యులతో చర్చించిన..సిఐ గంగాధర్



పఠాన్ చేరు, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ బొల్లారం సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న వినాయక చవితి సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక కమిటీ సభ్యులతో బొల్లారం సీఐ గంగాధర్ పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్ మాట్లాడుతూ..మున్సిపల్ పరిధిలో ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు అందరు కలిసి ఎలాంటి మత విభేధాలు రాకుండా వినాయక చవితి జరుపుకోవాలని అన్నారు. అలాగే డీజే సౌండ్ బాక్స్ ల అనుమతి లేకుంటే వినాయక మంటపాల దగ్గర ఏర్పాటు చెయ్యొదన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నవరాత్రులను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దశరథ, మున్సిపల్ పరిధిలోని వినాయక కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడిని జైలుకు పంపాం

### జైనూర్ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం విలేకరులతో ఎమ్మెల్యే వెడమ్మ బొజ్జు పటేల్

### ఇరు వర్గాల ప్రజలు సంయమనం పాటించాలి



ఖానాపూర్ (ఉట్నూర్) సెప్టెంబర్ 5(తరణం బ్యూరో) జైనూర్ మండలంలో ఓ మహిళపై అఘాత్యానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకొని జైలుకు పంపారని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలోఖానాపూర్ ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.జైనూర్ మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఘటన బాధాకరమని అన్నారు.జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క డిజీపితో మాట్లాడి నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.ఇరు వర్గాలు సంయమనం పాటించాలన్నారు.ఆదివాసీలను అడ్డంపెట్టుకొని కొందరు ప్రశాంతవంతమైన వాతావరణాన్ని చెడగొట్టే కుట్ర పన్నుతున్నారని,ఈ ఘటనలో బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు హస్తం ఉందన్నారు.అమాయక ఆదివాసి యువతను మభ్యపెట్టి వారి జీవితాన్ని సర్వ నాశనం చేయడానికి కొన్ని సంఘ విద్రోహ శక్తులు కుట్ర పన్నుతున్నాయని, ఆదివాసి యువత ఎవరో చెప్పిన మాటలు విని ఆగం కావొద్దని విజ్ఞప్తి చేశారు.సార్మెడీలు,పటేల్లు, ఆదివాసీ యువతకు మంచి మార్గం వైపు నడిపించాలని కోరారు.ఘటన జరగడానికి ముందు డిఎస్పీ వ్యవహరించిన తిరును డీజీపికి తెలుపుతామన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడానికి బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి హింసాత్మకమైన ఘటన జరగడానికి కారకులైనారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## అధిక వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి, రాజకీయ భేషజాలకు పోకుండా తక్షణమే ఐదు వేల కోట్లు కేటాయించాలి

### సీజనల్ వ్యాధులపై హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి హెల్త్ క్యాంపు లు నిర్వహించాలి

### పేద ప్రజల కాలనీల రక్షణకు చట్టం తేవాలి హైడ్రా నుంచి బడుగుల కాలనీలను మినహింపు చేయాలి..యంసిపిఐ (యు) కార్యదర్శి గాదగోని రవి పిలుపు




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి):యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం హైదరాబాద్ ఓంకార్ భవన్ లో కామ్రేడ్ ఇస్లావత్ దశరత్ నాయక్ అధ్యక్షతన రిగింది ఈ సమావేశం తొలుత ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుర్తె తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారికి, సమావేశం తొలుత 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించనైనది.ఈ సమావేశానికి విచ్చేసిన యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ..ఆగష్టు 31, సెప్టెంబర్ 1, 2 తేదీలలో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా పంటలు మునిగి పోవడం, చెరువు, కుంటలు ప్రాజెక్టు కాలువలు తెగి పోవడం, ఇండ్లు కూలి వేలాది మంది నిర్వాసితులు కావటం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినటం, రోడ్లు తెగటం, విధ్వంసం కావటంతో ప్రజా జీవనం మొత్తం అతలా కుతలం అయింది అని ఈ పరిస్థ తులలో రాజకీయాలు పక్కకు పెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాలని, ఈ విపత్తును జాతీయ విపత్తు గా ప్రకటించాలి అని అన్నారు. దెబ్బ తిన్న ప్రతి ఎకరాకు 30 వేలు తక్షణం నష్టం పరిహారం చెల్లించాలని, పంట కోల్పోయి న రైతులకు ఋణం మాపి చేయాలని తిరిగి పంట వేసుకోవడం కోసం పంట ఋణం ఇవ్వాలని, ఏ లాంటి కొరవీలు పెట్టకుండా రెండు లక్షల ఋణాలు మాఫీ చేయాలి, సబ్సిడీ ద్వారా విత్తనాలు ఇవ్వాలని ఈ తీవ్రతను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం సమన్వయంతో ప్రజలను ఆదుకోవాలని వర్షాలతో ప్రజలు ఇన్ని ఇబ్బందులు ఉంటే మరో వైపు సీజనల్ వ్యాధుల స్వైర విహారం ఒక వైపు, అక్కడ అక్కడ నమోదు అవుతున్న సైన్ ఫ్లూ కేసులు నమోదు అవ్వటం జరుగుతున్నందున వెంటనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ నీ ప్రకటించి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పేద వారికి ఉచిత వైద్యం అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తేవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. చెరువులు, నాళాలను ఆక్రమించి అడ్డగోలుగా నిర్మించిన కట్టడాలు, ఫామ్ హౌస్ లు, రియల్ ఎస్టేట్ లు భూకబ్జాల నుంచి ప్రభుత్వ భూములు రక్షించె విధానంలో స్వాతంత్ర్య కాలం నుంచి పాలించిన పాలకుల కారణంగానే నేడు హైడ్రా లాంటి సంస్థలను ఏర్పాటు చేయాల్సి వచ్చింది అని ఈ హైడ్రా భూకబ్జా దారులపై మాత్రమే కేంద్రీకరణ చేయాలని బడుగు వర్గాల కాలనీల వైపు రావద్దని, అవసరం అయితే పేద ప్రజల కాలనీల రక్షణకు ప్రత్యేక చట్టం తెచ్చి హైడ్రా పేదలకు అండగా నిలువాలని యంసిపిఐ(యు) పార్టీ డిమాండ్ చేస్తున్నది అని.ఈ హైడ్రా ఎట్టి పరిస్తితుల్లో భూకబ్జా దారులను వదల వద్దని రాష్ట్ర ప్రభుత్వంను యంసిపిఐ (యు) డిమాండ్ చేస్తున్నది. ఈ సమావేశంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి ఎ.అనిల్ కుమార్. గ్రేటర్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, గాదె మల్లేశ్ పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, తాండ్ర కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన..రవీందర్ యాదవ్

### సరైన గురువు ఉంటే చిన్న దీపం కూడా సూర్యుడిలా ప్రకాశించగలదు..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గురువు లేకపోతే జీవితంలో ఎవరూ సక్సెస్ కాలేరని, ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో రూపంలో గురువు ఉంటారని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. గురువు ఆశీర్వాదంతోనే జీవితానికి సన్మార్గం దొరుకుతుందని వెల్లడించారు. విజయవంతమైన జీవితానికి గురువే పునాదిగా నిలుస్తారని కొనియాడారు. టీచర్స్ డే సందర్భంగా గురువారం మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయు లకు సన్మానం చేశారు. ఎనిమిది మంది టీచర్స్ ను ఘనంగా సత్కరించి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర అన్నారు. జీవితంలో మొదటి గురువు తల్లి, అక్కడి నుంచి పాఠశాలలో విద్య నేర్పిన ప్రతి గురువు మన జీవితంలో ఎదుగుదలకు కారకులు అవుతారన్నారు. మనకు జ్ఞానాన్ని బోధించి, ముందుకు సాగడానికి సన్మార్గ బోధన చేసేది గురువు మాత్రమేనని వెల్లడించారు. ఏమి ఆశించకుండా తల్లి, తండ్రుల తర్వాత మన ఎదుగుదలను కోరుకునేది టీచర్స్ అని కొనియాడారు. విద్యార్థి దశలో ఉపాధ్యాయులు చూపే మార్గమే వారికి భవిష్యత్ ను నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో గురువు ఉంటారని, మన ఎదుగుదలకు బాటలు వేసిన వారికి ఉన్నత స్థానంలో ఉండి వారికి సంతోషాన్ని ఇవ్వాలన్నారు. సరైన మార్గదర్శకుడు ఉంటే చిన్న దీపం కూడా సూర్యుడి లాగా ప్రకాశించ గలదని రవీందర్ యాదవ్ అన్నారు. అనంతరం స్కూల్ లోని వసతులు, విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన, స్కూల్ సాధించిన విజయాలను ఉపాధ్యాయులు రవీందర్ యాదవ్ కు వివరించారు.

## గూడూరులో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా జరిగాయి..

### గర్భవతులకు ఘనంగా సీమంతాలు సిడిపిఓ మహబూబి



నెల్లూరు సెప్టెంబర్ 5(తరణం బ్యూరో )తాజా కూరగాయల్లో పోషక విలువలు ఉంటాయని,తల్లులు,గర్భవతులు అలాంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సీ.డీ.పీ.వో మెహబూబి సూచించారు. గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో పట్టణం మరియు గ్రామీణ మండలానికి సంబంధించి పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగాయి.గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో పట్టణం మరియు గ్రామీణ మండలానికి సంబందించిన గర్భవతులకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా సీమంతాలను ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీఓ మెహబూబి మాట్లాడుతూ..గర్భవతులు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు.తాజా కూరగాయల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని,అలాంటి ఆహారాన్ని తీసుకోవాలన్నారు.క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సహాయ సీడీపీవో జ్యోతి కిరణ్, వెలుగు అధికారిణి బుజ్జమ్మ,సూపర్ వైజర్లు స్వరూపా రాణి, చెంచులక్ష్మి , హైమావతి, రేణుక, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

06.09_Thur-Tharanam 1-8.qxd 9/5/2024 7:28 PM Page 7



# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలి

**విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు కావాలి**
**మా అమ్మ కూడా టీచర్... ఆమె స్ఫూర్తితోనే ఐఎఎస్ సాధించా**
**ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవ వేడుక**
**కలెక్టర్ ఆనంద్**
**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ప్రజాప్రతినిధులు తదితరులు**



నెల్లూరు, సెప్టెంబర్ 5(తరణం బ్యూరో )ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గురు పూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురుస్థానం ఉపాధ్యాయులకు ఇస్తారన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నప్పటి నుండి మంచి మార్గం చూపి ఉన్నత స్థాయికి వచ్చే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కేరళ రాష్ట్రంలో చిన్న గ్రామంలో చదువుకున్నానని, తన తల్లి ఉపాధ్యాయురాలు అని పాఠశాలలోని ఉపాధ్యాయుల సూచన మేరకు ఐఏఎస్ సాధించానని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాథమికంగా 60 జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో నెల్లూరు జిల్లాను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేసే దిశలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్టి పిల్లల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి : సోమిరెడ్డి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..ఎస్టి పిల్లల విద్యాభివృద్ధికి,భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించి సక్రమమైన మార్గంలో నడిపించాలన్నారు. విద్యార్థులకు గురువును మించిన దైవం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధికశాతం నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. త్వరలో ప్రభుత్వం డి. ఎస్.సి ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పేదపిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా అవార్డులు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గురుపూజోత్సవం సందర్భంగా అవార్డులు తీసుకుంటున్న ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో భవిష్యత్తులో అవార్డులు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల తర్వాత గురుస్థానం వారి మనసులో ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చిన్ననాటి నుండి మార్గదర్శకంగా నిలబడాలన్నారు.ముందుగా గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ నగర మేయర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 60 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.రామారావు, విద్యాశాఖ ఏపీసీ ఉషారాణి, వయోజన విద్య డి డి ఆజాద్,పలువురు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 05(తరణం విలేఖరి) : ఓనమాలతో మొదలైన అక్షరాలు – మనిషి జీవితాన్నే మార్చేసే గెలుపు మెట్లు అటువంటి ఓనమాలు నేర్పించి అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి విజ్ఞాన జ్యోతిని వెలిగించే వారు గురువులు, అటువంటి గురువులకు ఘనంగా గురుపూజ దినోత్సవం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. గురు బ్రహ్మ, గురు విష్ణు గురు దేవో మహేశ్వరహగురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అని గొప్ప వక్త, ఉపాధ్యాయుడు, పండితుడు, తత్వవేత్త, విద్యావేత్త మరియు రాజనీతిజ్ఞుడు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, తెలుగు సీనియర్ అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. వారు మాట్లాడుతూ విద్యను నేర్పి, విజ్ఞానం, వివేకం నింపి, నాగరికత నేర్పించి, విద్యార్థుల జీవితానికి అర్థం తెలిపి, వారికి విలువలు పెంచి, వారి జీవితంలో మానవత్వపు విలువలు నింపే వారే గురువులు. కాబట్టి ఈ రోజున ఆ గురువులను పూజించడం మనకు ఎంతో ముఖ్యమన్నారు. మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి వారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరికీ విద్యార్థులు పాద పూజ చేసి పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రసంగాలతో సభను జయప్రదం చేశారు. ఈ గురుపూజ దినోత్సవంలో ఉపాధ్యాయులు నారాయణమ్మ, పుష్పలత, ప్రభాకర్ రావు, చెన్నమ్మ, అరుణ, శివ ప్రసాద్ రెడ్డి, ప్రమీల, ఎలిజిబెత్ రాణి, చంద్రమౌళి, సంధ్యారాణి, మంజుల, సుమతి, సుహాసి, హేమలత, ఓబులేసు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు.



మదనపల్లి సెప్టెంబర్ 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మదనపల్లె కళాశాల నందు టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఆర్ ఆర్ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మరియు అతిథులు సర్వే పల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు బి.టి కళాశాల విశ్రాంతి ఉపాధ్యాయు లను సన్మానించడం జరిగింది. ఇందులో జిల్లా పరిషత్ హైస్కూల్ నెమలి శ్రీనివాసరావు, రంగా చార్యులు, శాంతమ్మ, బిటి కళాశాల నుంచి మోడెం వెంకట రమణ, మధుసూధన్ లను సత్కరించారు. ఈ కార్యక్రమం లో నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ ఎంతో మందికి తమ బోధన ద్వారా ఉన్నత స్థానాలకు ఎదిగేలా చేసిన అధ్యాపకులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని, మనల్ని లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే, గుండెలపై తన్నుతూ ఆటలాడిన మనకు నడక నేర్పే నాన్న రెండో గురువని, ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచు కోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువన్నారు. అందుకే పెద్దలు మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవోభవ అన్నారని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ గురువు లేనిదే విద్య లేద అని, విద్య లేనిదే జ్ఞానం లేదని, జ్ఞానం లేకపోతే ఈ లోకం మనుగడే ఉండదన్నారు. అందుకే గురువే ఈ ప్రపంచానికి అధిపతని, గురువే మనకు ప్రత్యక్ష దైవమని పేర్కొన్నారు. దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తానన్నారు.మహానుభావుడు కబీర్ దాస్. ఎందుకంటే ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పదని, 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం అన్నారు. మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్నమాట. అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది అన్నారు. అతిథులు మాట్లాడుతూ మమల్ని గుర్తుపెట్టుకొని ఈ కార్యక్రమానికి పిలిచి ఇంతటి సత్కారాన్ని అందించిన కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఏ. విజయ భాస్కర్ చౌదరి కి మరియు కళాశాల సిబ్బందికి కృతతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యెన్.సి.సి కో ఆర్డినేటర్ రాజేష్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ యూ విజయ లక్ష్మి, అసోసియేట్ డీన్ ఆర్%డ%డి డాక్టర్. తులసీరామ్ నాయుడు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ పునర్నిర్మాణం లో గొప్ప పాత్ర పోషించేవారు ఉపాధ్యాయులు



రాజంపేట.సెప్టెంబర్ 5 (తరణం ప్రతినిధి) దేశ పునర్మాణములో గొప్ప పాత్ర పోషించేవారు ఉపాధ్యాయులని విజన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు.గురువారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పోతు గుంట రమేష్ నాయుడు రాజంపేటలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమానికి రాజంపేట ఎంఈఓ రఘునాథరాజు సభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మా సంస్థ ద్వారా గత అనేక సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా మంచి శుభ పరిణామం అన్నారు. ఉపాధ్యాయులు సూర్యుడు లాంటివారని వారి వెలుగుతో పాటు విద్యార్థుల్లో జ్ఞాన వెలుగును నింపుతూ దేశ భావి పౌరులుగా దేశ పునర్నిర్మాణంలో వారి పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజంలో మంచి పౌరులుగా ఉండాలంటే అది తరగతి నాలుగు గోడల మధ్యలోనే నిర్మించబడతారని, ఉపాధ్యాయులు సమాజం పట్ల వృత్తిపట్ల దేశభక్తి పట్ల ఎప్పటికప్పుడు విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు విద్య తో పాటు నేర్పించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు సుబ్బరాయుడు, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు వై సుబ్రమణ్యం రాజు విజన్స్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఏ. వెంకటసుబ్బయ్య నాయుడు పట్టుపోగుల ఆదినారాయణ పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్**




అన్నమయ్య సెప్టెంబర్ 5 (తరణం బ్యూరో)జిల్లాలో పంట కోత ప్రయోగాలు వ్యవసాయ శాఖ సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వ్యవసాయ శాఖ మరియు ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు మరియు ఈ పంట నమోదుపై జిల్లాలోని అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ మరియు వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ మాట్లాడుతూ.... పంట కోత ప్రయోగాలు ఎంపిక కాబడిన పంటల యందు వ్యవసాయ సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని వీటి ద్వారా వ్యవ వ్యవసాయ ఉత్పత్తులను అంచనా వేయడం , రుణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది ప్రతి ఒక్కరూ కూడా గ్రామంలోని రైతులు సాగుచేసిన పంటలను ఈ పంట నందు నమోదు చేయాలని దీని ఆధారంగా రైతులకి పంటల బీమా పంట నష్ట పరిహారాలు వర్తిస్తాయని కావున పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నందు నమోదు కావాలని కోరారు. ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య మాట్లాడుతూ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ అందరూ కూడా ఈ పంట కొత్త ప్రయోగాల పైన మండల స్థాయిలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ నిర్వహించి తగు జాగ్రత్తలు తెలపాలని కచ్చితత్వంతో కూడిన పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య, శిక్షణ అధికారి శ్రీనివాసులు ,జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు మరియు స్టాటిస్టికల్ అధికారులు పాల్గొన్నారు.

# వీరబల్లెలో ఘనంగ్గా గురుపూజోత్సవం




అన్నమయ్య సెప్టెంబర్ 5( తరణంబ్యూరో )అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లిమండల కేంద్రంలో ఉన్నప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజంతుల్లా గారు మాట్లాడుతూ గురువులే విద్యార్థి జీవితానికి మెరుగులు దిద్దే వాడిని ప్రతి ఒక్కరూ గురువును గౌరవించాలని తెలిపారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య మాట్లాడుతూ గురువు విద్యార్థులు పాఠశాలలో పాటు జీవిత పాఠాలను కూడా మెరుపుతాడని, సంస్కారంలో కూడిన ఉద్యను నేర్చుకోవాలి అని తెలియజేశారు . మరో ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి, వెలుగులు నింపే వాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, రమేష్ రాజు, ప్రసాద్, వేణుగోపాల్, అరుణమ్మ, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిన. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజంతుల్లా గారు మాట్లాడుతూ గురువులే విద్యార్థి జీవితానికి మెరుగులు దిద్దే వాడిని ప్రతి ఒక్కరూ గురువును గౌరవించాలని తెలిపారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య మాట్లాడుతూ గురువు విద్యార్థులు పాఠశాలలో పాటు జీవిత పాఠాలను కూడా మెరుపుతాడని, సంస్కారంలో కూడిన ఉద్యను నేర్చుకోవాలి అని తెలియజేశారు . మరో ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి, వెలుగులు నింపే వాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, రమేష్ రాజు, ప్రసాద్, వేణుగోపాల్, అరుణమ్మ, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కడప ఉక్కును "టెంకాయలుకొట్టే ఫ్యాక్టరీ"గా పాలకులు దిగజార్చారు.

**-ముగ్గురు ముఖ్యమంత్రులు "4 దఫాలు శంకుస్థాపన"లు చేసినా ఫలితం శూన్యం.**
**-సినీతార జత్వానీని మోసం చేసిన "క్రిమినల్ సజ్జన్ జిందాల్" కు కేటాయించిన భూములు, గనులు రద్దు చేయాలి.**
**-"రెవెన్యూ సదస్సు"లకు అన్ని పార్టీల ప్రతినిధులను పిలవాలి.**
**-గ్రామ పెత్తందారుల భూకబ్జాలపై గ్రామసభల్లో "క్రిమినల్ కేసులు" నమోదు చేయాలి.**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్.**



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -05-(తరణం విలేఖరి)-సెప్టెంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు స్థానిక కాంబెల్ హాస్పిటల్ మీటింగ్ హాల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జమ్మలమడుగు మండల కమిటీ కార్యదర్శి దాస్ ఆధ్వర్యంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు విజయ్ ప్రిన్సిపాల్ గా రెండవ రోజు "శాస్త్రీయ రాజకీయ శిక్షణ తరగతులు"లకు హాజరైన కడప జిల్లా సిపిఎం కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... 2014 రాష్ట్ర విభజనచట్టం దేశ అత్యున్నత పార్లమెంటు,రాష్ట్రపతి ల ఆమోదంతో చేయబడిన చట్టం అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు ఇస్తామని నాటి పాలక, ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవ ఆమోదంతో రాజముద్ర వేశారన్నారు. దేశంలో రాజస్థాన్ తర్వాత అత్యంత వెనుకబడిన కరువు పీడిత ప్రాంతం రాయలసీమ ప్రాంతంలోని నడిబొడ్డు కడపజిల్లాలోని జమ్మలమడుగుకు 185 కిలోమీటర్లు సమీపంలోని బళ్లారి జిల్లాలో 2,467 మిలియన్ టన్నుల "ఫస్ట్ క్లాస్ ఐరన్ ఓరు" అందుబాటులో ఉండి, భవిష్యత్తులో 100సంవత్సరాలకు కావలసినంత ఐరన్ ఓర్ లభ్యమవుతున్నదని, కృష్ణానది నుండి గండికోట, మైలవరం ప్రాజెక్టులకు నీటి నిలువలు పుష్కలంగా అందుబాటులో ఉంటుందని, పక్కనే ఉన్న రాయలసీమలో భారీవిద్యుత్ థర్మల్ కేంద్రంనుండి కావలసినంత విద్యుత్తు అందుతుందని, ముద్దనూరు నేషనల్ హైవే రైల్వే లైన్ స్టేషన్ ద్వారా, కృష్ణపట్నం ఓడరేవు ద్వారా ఎగుమతులు, దిగుమతులకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, కరువు పీడిత రాయలసీమ జిల్లాలలో కావలసినంత మానవ వనరులు, యువశక్తి లభ్యమవుతున్నాయని, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో , నివాసయోగ్యమైన జమ్మలమడుగు పట్టణం పక్కనే ఉన్నందున , కేంద్ర ప్రభుత్వ ఉక్కు కర్మాగారాల నిర్మాణ సంస్థ "సెయిల్" ఆధ్వర్యంలో "భారీ స్టీల్ ప్లాంట్" ఏర్పాటు చేస్తామని చట్టంలో పొందుపరిచి "రాష్ట్ర విభజన" చేశారన్నారు. నాటి నుండి నేటి వరకు 15 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తన స్వార్థ రాజకీయాల కోసం కుట్రపూరితంగా దాటవేసి, పార్లమెంటులో ఫీజిబిలిటీ లేదని అబద్దాలను, కేంద్ర ఉక్కు కర్మాగారాల నిర్మాణాల ప్రభుత్వ శాఖ నుండి పార్లమెంటు వేదికనుండి దేశ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటన చేపించి, దగాచేశారన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలే నిర్మిస్తామని నమ్మబలికి ఊరించిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి, చిట్టి మట్టి చింతల వద్ద "బ్రాహ్మణి స్టిల్స్"శంకుస్థాపన చేయడం, దాని చైర్మన్ గాలి జనార్దన్ రెడ్డి భారీ ఆర్థిక నేరస్తునిగా పట్టుబడి జైలుకు పోవడంతో ఆగిపోయిందని తెలిపారు. తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంబాలదిన్నెవద్ద హడావుడిగా రాష్ట్రంలో స్టీల్ అథారిటీ స్థానిక సంస్థను ఏర్పాటు చేస్తామని నమ్మబలికి, దానికి నిధులు కేటాయించకుండా, శ్రద్ధ వహించకుండా మోసపూరితంగా మభ్యపెట్టే శంకుస్థాపనచేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. మలి విడతలో వై.యస్.జగన్మోహన్ రెడ్డి వచ్చి విడతలవారీగా "ఎస్సార్ స్టీల్" కంపెనీకి 15 వేల కోట్లతో 2019 డిసెంబర్ 23న శంకుస్థాపన చేశారని, జిల్లాలోని ఫ్రాక్షనిస్టులకు ముడుపులు చెల్లించలేక అది కనపడకుండా పోయిందన్నారు. "డిఫాల్ట్ కంపెనీ లిబర్టీ గుప్తా ఫ్యామిలీ గ్రూప్ సమస్థ" కు ఇచ్చి ఎత్తేసారని, మళ్లీ బొంబాయి సినీ తార జత్వానిని లైంగిక దోపిడీ చేసి మోసం చేసిన "క్రిమినల్ సజ్జన్ జిందాల్ స్టీల్ కార్పొరేట్ సమస్థ" తో కలిసి శంకుస్థాపన చేసి భూములు, గనులు, నిధులు ఇచ్చారని వారు కూడా నిర్మించలేదని వెంటనే వారికి ఇచ్చిన భూములు, గనులు, నిధులు, మోసం చేసిన ఆ సంస్థ నుండి ప్రభుత్వ రాయల్టీతో కలిపి అసలు, వడ్డీ, ప్రజాధనాన్ని వెనక్కు వసూళ్లు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని పరిపాలించిన ముగ్గురు ముఖ్యమంత్రూలు, నాలుగు దఫాలు రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన "కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని" "టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీ"గా దిగజార్చారని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాలు అన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ లోని కడప జిల్లా ప్రజలకు నరేంద్ర మోడీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, వై.యస్. జగన్మోహన్ రెడ్డి లు కడప ఉక్కు ఫ్యాక్టరీ వస్తుందని ఊరించి అందరూ మోసం చేశారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి నేడు "గ్రామ రెవెన్యూ సదస్సులు" సెప్టెంబర్ 15 నుండి ఏర్పాటు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వెల్లడి చేశారని, ఈ 'గ్రామ రెవెన్యూ సదస్సు"లో గ్రామీణ బడుగు, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఒంటరి మహిళల, దేవుని మాన్యాలన, అసైన్మెంట్ పట్టాల, వంశపారపర్యంగా అనుభవిస్తున్న పేదల భూముల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. గ్రామ పెత్తందారులైన భూకబ్జా కోర్లపై, ల్యాండ్ గ్రాబింగ్ కేసులను, ప్రొఫెషనల్ ల్యాండ్ గ్రాబింగ్ విలేజ్ క్రిమినల్స్ పై, పి.డి. యాక్టులు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు, నేర ప్రవృత్తితొ ప్రవేట్ భూముల్లోకి దురాక్రమణ చేసే గ్రామీణ పెత్తందారులపై, క్రిమినల్ ఇంటిమసి ట్రెస్ పాస్ చేసే వారిపై కేసులు పెట్టే దమ్ము ఈ రాష్ట్ర ప్రభుత్వ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఉందా? అని వారు నిలదీశారు. గ్రామపెత్తందారులు ఏ పార్టీ అధికారంలోకి వస్తే, ఆ పార్టీలోకి, పార్టీలు ఫిరాయించి వారి దురాక్రమణలు కాపాడుకుంటూ ఉంటారని వారు తెలిపారు. ప్రతి గ్రామ రెవెన్యూ సదస్సుకు స్థానిక అన్ని పార్టీల ప్రతినిధులను, పౌర సమాజం ప్రజాసంఘాల ప్రతినిధులను పిలవాలని డిమాండ్ చేశారు. అక్కడే క్రిమినల్ కేసు నమోదు చేయడానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బందికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రెవెన్యూ రికార్డులను ఫోర్జరీ చేసే, గ్రామ పెత్తందారుల ప్రలోభాలకు గురై అవినీతికి పాల్పడే అధికారులపై గ్రామ రెవెన్యూ సదస్సుల్లో చర్యలు ఉండాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, స్థానిక సిపిఎం మండల కమిటీ సభ్యులు వినయ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, మైలవరం మండల సిపిఎం కార్యదర్శి కొండయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు



అన్నమయ్య సెప్టెంబర్ 5( తరణం బ్యూరో)దేశవ్యాప్తంగా , రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ క్రింది మిస్ కాల్ నెంబర్ కు ఫోన్ చేస్తే 8800002024 నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చాక చేపడుతున్నటువంటి కార్యక్రమాలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విరివిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మరియు కూటమి నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, ఆనంద గజపతిరాజు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరాజు ,అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు బత్తల హరిబాబు, ధీరజ్ ,కుమారస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి





కడప, సెప్టెంబర్ 5 (తరణం ప్రతినిధి)2024 సెప్టెంబర్ 5వ తేదీన జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్కమలాపురం సబ్ జైలు, ప్రొద్దుటూరు సబ్ జైలు, జమ్మలమడుగు సబ్ జైలు, పులివెందుల సబ్ జైలు విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, వంటగదులను, వసతి గదులను, టాయిలెట్లను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సబ్ జైలు సూపరిండెంట్, ప్రొద్దుటూరు సబ్ జైలు సూపరిండెంట్, జమ్మలమడుగు సబ్ జైలు సూపరిండెంట్, పులివెందుల సబ్ జైలు సూపరిండెంట్, ఖైదీలు పాల్గొన్నారు.

# డా.ఎన్టీఆర్ వైద్య సేవలపై ఫిర్యాదులు వస్తే చర్యలు

**-10 కేసులకు రూ.1.54 లక్షలు జరిమాన**
**-డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశంలో..**
**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**





కడప, సెప్టెంబర్ 05( తరణం బ్యూరో) : ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఆరోగ్య సేవలు పొందిన వారి నుంచి ఫిర్యాదులు వస్తే ఆస్పత్రులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించి ఆసుపత్రులపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులపై సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యం తో కలెక్టర్ విచారణ చేసి జరిమానాలు విధించారు.కడపలో హెూలిస్టిక్, తిరుమల, సన్ రైజ్ ఆసుపత్రులు, ప్రొద్దుటూరులోని కేవీఆర్ ఆసుపత్రి, పులివెందులలోని శ్రీ రాజా రాఘవేంద్ర ఆసుపత్రి .. మొత్తం ఐదు నెట్వర్క్ ఆస్పత్రుల్లో 14 ఫిర్యాదులు వచ్చాయని ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ బాలాంజనేయులు కలెక్టర్ కు తెలిపారు. ఇందులో ఎక్కువ కేసులు లబ్ధిదారుడి నుంచి డబ్బులు తీసుకొని వైద్యం అందించారని ఫిర్యాదులు అందాయని ఆయన కలెక్టర్ కు విన్నవించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నిబంధనల మేరకు డా.ఎన్టీఆర్ వైద్య సేవలను పూర్తి ఉచితంగా, మెరుగైన ట్రీట్మెంట్ ను అందించాలి. కానీ మీ పై అభియోగాలు అందాయన్నారు. డబ్బులు ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది. ఎందుకు రీఫండ్ చేయాల్సి వచ్చిందన్న అంశంపై సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాన్ని కలెక్టర్ ప్రశ్నించారు. ఆస్పత్రికి వచ్చేలోపలే ప్రాథమికంగా కొన్ని పరీక్షలు చేసుకొని కొంత మొత్తం ఖర్చుచేసి వస్తున్నారని, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించినప్పటికీ ..ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా లబ్ధిదారులు ఫిర్యాదులు చేస్తున్నారని ఆస్పత్రుల ప్రతినిధులు కలెక్టర్ కు తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఉచిత వైద్యం అందించాలని, ఎన్టీఆర్ వైద్య సేవల లబ్ధిదారులకు ఇబ్బంది కల్గించే ఏ చర్యలైనా తప్పుగానే పరిగణించడం జరుగుతుందన్నారు. ఇరువైపులా వాదనలు విన్న తరువాత అయిదు ఆసుపత్రులకు సంబంధించి మొత్తం 14 కేసులలో 10 కేసులకు రూ.1.54 లక్షలు పెనాల్టీ చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన 4 కేసులకు సంబంధించి ఆసుపత్రుల వారి తరపున తగిన అధారాలు ఉన్నందున హెచ్చరించి కొట్టి వేశారు.

ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, ఏడీ పీఆర్ వేణుగోపాల్ రెడ్డి, డీఎం రమేష్ బాబు, ఆసుపత్రుల యాజమాన్యాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు జాతీయలోక్ అదాలత్ మీటింగులు

**కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి**
**కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్**

కడప, సెప్టెంబర్ 5 (తరణం ప్రతినిధి )2024 సెప్టెంబర్ 5వ తేదీన కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు- ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్కమలాపురం కోర్టు, జమ్మలమడుగు కోర్టు, పులివెందుల కోర్టుల నందు ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగులునిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 సెప్టెంబర్ 14 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు, కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితి చైర్ పర్సన్ కం జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి, చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జ్ ఎం చంద్రశేఖర్ రెడ్డి( పులివెందుల) , బార్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎక్సైజ్ అధికారులు, బ్యాంక్ అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.